# Eenadu

## తెలుగు రాష్ట్రాల నుంచి

# 450 మంది మెయిన్స్‌కు!

ఈనాడు, హైదరాబాద్: యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలో ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 450 మంది ఉత్తీర్ణులై మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు తెలిసింది. తెలంగాణ; ఆంధ్రప్రదేశ్‌ల నుంచి 99,234 మంది దరఖాస్తు చేయగా, ఆగస్టులో జరిగిన ప్రిలిమ్స్‌లో 38,980 మంది పరీక్ష రాశారు. వీరిలో హైదరాబాద్ నుంచే

(మిగతా 2లో)

+ తెలుగు రాష్ట్రాల నుంచి

450 మంది మెయిన్స్‌కు!

(మొదటి పేజీ తరువాయి)

అత్యధికంగా 21,611 మంది పరీక్ష రాశారు. ఇప్పుడు అర్హత సాధించినవారికి మెయిన్స్ పరీక్ష డిసెంబరులో జరుగుతుంది. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో విజయవంతమైన వారంతా తదుపరి దశ ప్రధాన(మెయిన్) పరీక్షల కోసం తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని యూపీఎస్సీ తెలిపింది. ఈ-ప్రవేశ పత్రం, ప్రధాన పరీక్షల కాల నిర్ణయ పట్టిక (టైమ్ టేబుల్)లను వెబ్‌సైట్ (www.upsc.gov.in) లో ఉంచనున్నట్లు వెల్లడించింది. ప్రధాన పరీక్షలకు ప్రిలిమ్స్ విజేతలంతా అక్టోబరు 7 నుంచి 20 వరకూ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. అర్హత (కటాఫ్) మార్కులు, సమాధానాల కీ వంటివి సివిల్ సర్వీసు పరీక్షలు-2016 తుది ఫలితాల అనంతరం వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

### సివిల్ సర్వీసెస్‌లో తగ్గిన అర్హుల సంఖ్య

'ఈసారి ప్రిలిమ్స్ పరీక్ష చాలామందిని ఆశ్చర్యపర్చింది. ప్రశ్నల్లో ఎక్కువ శాతం తాజా పరిణామాలపై ఉండటంతో చాలామంది తడబడ్డట్లు చెబుతున్నారు. ఈసారి పోస్టులు కూడా తక్కువే కాబట్టి.. అర్హుల సంఖ్య కూడా తగ్గినట్లు కన్పిస్తోంది' అని బ్రెయిన్‌ట్రీ సంస్థ డైరెక్టర్ గోపాలకృష్ణ అభిప్రాయపడ్డారు.